ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 24-8-2025 సంపుటి : 1 సంచిక :72 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-

## అలాగైతే అమెరికానే గట్టిగా స్పందించాలి: జెలెన్‌స్కీ

ద్వైపాక్షిక చర్చలకు రష్యా సానుకూలంగా స్పందించకపోతే అమెరికానే కలుగజేసుకొని గట్టిగా ప్రతిస్పందించాలని ఉక్రెయిన్ కోరింది.



ద్వైపాక్షిక చర్చలకు రష్యా సానుకూలంగా స్పందించకపోతే అమెరికానే కలుగజేసుకొని గట్టిగా ప్రతిస్పందించాలని ఉక్రెయిన్ కోరింది. ఈ మేరకు కీవ్ అగ్రరాజ్యాన్ని అభ్యర్థించింది.తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందిస్తూ భూభాగం విషయంలో రష్యా ఎలాంటి రాయితీలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందో అన్న విషయంపై స్పష్టత లేదన్నారు. మిగతా 2లో

## 5.5 కోట్ల మంది టార్గెట్, వారికి నిలుపుదల

అమెరికాలో వీసాల విషయంలో ట్రంప్ మరింత కఠినంగా వ్యవహరిస్తోంది.



వాషింగ్టన్: అమెరికాలో వీసాల విషయంలో ట్రంప్ మరింత కఠినంగా వ్యవహరిస్తోంది. అమెరికా ఉన్న సుమారు మిగతా 2లో

## బీజేపీకి మద్దతివ్వడానికి
# వైసీపీకి సిగ్గుండాలి

ఇది వైకాపా తెలుగు ప్రజలకు చేసిన ద్రోహం కాదా?: వైఎస్ షర్మిల
వైసీపీ ముసుగు మళ్లీ తొలగింది.. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది: షర్మిల
ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయేకు వైసీపీ మద్దతివ్వడంపై షర్మిల విమర్శ
బీజేపీతో తెర వెనుక అక్రమ పొత్తు కొనసాగిస్తోందని మండిపాటు
బాబు, జగన్, పవన్ ముగ్గురూ బీజేపీకి తొత్తులేనన్న షర్మిల



ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైసీపీ మరోసారి తన బీజేపీ అనుకూల వైఖరిని బయటపెట్టుకుందని, ఆ పార్టీ బీజేపీకి బీ-టీమ్‌గా పనిచేస్తోందన్నది మళ్ళీ రుజువైందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఉపరాష్ట్రపతి మిగతా 2లో

ఎరువుల లభ్యత, సరఫరా, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించిన సీఎం

కాకినాడ సమీపంలో గ్యాస్ లీక్ ఘటనపై ఆరా

ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు బిజీ.. బిజీ

గోదావరి, కృష్ణా నదులకు ఎగువ నుంచి వస్తున్న భారీ ప్రవాహాలు, వరదల పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఢిల్లీ నుంచి సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలతో పాటు ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా తాజా పరిస్థితులపై సీఎం ఆరా తీశారు.

రెండు నదులకు వస్తున్న వరద ప్రవాహాలు, పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, నివాస సముదాయాలకు సంబంధించి అధికారులు సీఎంకు వివరించారు.

కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో శ్రీశైలం నుంచి 5.20 లక్షలు, నాగార్జున సాగర్ నుంచి 4.32 లక్షలు, పులిచింత నుంచి 4.07 లక్షలు, ప్రకాశం బ్యారేజ్ నుంచి 4.53 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు

రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమీక్ష చేశారు.

ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు.


## వరద ప్రవాహాలపై..
# అప్రమత్తంగా ఉండండి

తప్పుడు సమాచారాలకు తావు లేకుండా చూడండి

కృష్ణా,గోదావరి నదుల్లో వరద ప్రవాహాలపై సీఎం సమీక్ష

రాష్ట్రంలో ఎరువుల లభ్యతపై సీఎం చంద్రబాబు ఆరా

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ



గోదావరి వరదల కారణంగా పరివాహక ప్రాంతంలోని లంక గ్రామాలు, పోలవరం ముంపు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు వివరించారు. ఈ ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

గోదావరి, కృష్ణా నదులకు ఎగువ నుంచి వస్తున్న భారీ ప్రవాహాలు, వరదల పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఢిల్లీ నుంచి సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలతో పాటు ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా తాజా పరిస్థితులపై సీఎం ఆరా తీశారు. రెండు నదులకు వస్తున్న వరద ప్రవాహాలు, పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, నివాస సముదాయాలకు సంబంధించి అధికారులు సీఎంకు వివరించారు. కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో శ్రీశైలం నుంచి 5.20 లక్షలు, నాగార్జున సాగర్ నుంచి 4.32 లక్షలు, మిగతా 2లో

## జగన్ 2.0 అంటే ఏంటో కూటమికి చూపిస్తాం



- ఈవీఎంల ట్యాంపరింగ్‌తోనే కూటమి అధికారంలోకి వచ్చిందన్న రోజా
- ప్రజలను చంద్రబాబు సర్కారు దొంగ దెబ్బ తీసిందని మండిపాటు
- మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని ధీమా

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఈవీఎంల అవకతవకల వల్లే అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా అన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను దొంగ దెబ్బ తీసిందని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ తిరిగి మిగతా 2లో

## అమరావతిని ఆపాలని చూస్తే.. ప్రజలే ఛీ కొడతారు



- కొండవీటి వాగు వద్ద సమస్య ఏంటో తెలుసుకోకుండా దుష్ప్రచారం చేశారని మంత్రి నారాయణ మండిపడ్డారు.
- రాజధానిలో నీరుకొండ వద్ద కొండవీటి వాగును ఆయన పరిశీలించారు.

అమరావతి: కొండవీటి వాగు వద్ద సమస్య ఏంటో తెలుసుకోకుండా దుష్ప్రచారం చేశారని మంత్రి నారాయణ మండిపడ్డారు. మిగతా 2లో

## ఏపీలో ఈ నెల 25 నుంచి
# కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

తొలి దశలో 9 జిల్లాలకే పరిమితం

ఏపీలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం

ఈ నెల 25వ తేదీన కార్యక్రమం ప్రారంభం

విజయనగరం, విశాఖ, ఎన్టీఆర్, తిరుపతి జిల్లాల్లో పంపిణీ

నెల్లూరు, శ్రీకాకుళం, ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లోనూ జారీ

మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



ఆంధ్రప్రదేశ్‌లో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మిగతా 2లో

## తప్పకుండా ప్రతిఫలం ఉంటుంది

మిథున్ ఆరోగ్యంగా, ధైర్యంగా ఉన్నారు

సీఎం చంద్రబాబు నాయుడు తప్పకుండా ప్రతిఫలం అందుకుంటారని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హెచ్చరించారు.

లిక్కర్ కేసులో రిమాండ్ ఖైదీగా రాజమండ్రి సెంట్రల్ జైలు లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డి తో ఆయన ములాఖత్ అయ్యారు.



సీఎం చంద్రబాబు నాయుడు తప్పకుండా ప్రతిఫలం అందుకుంటారని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హెచ్చరించారు.లిక్కర్ కేసులో రిమాండ్ ఖైదీగా రాజమండ్రి సెంట్రల్ జైలు లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డి తో ఆయన ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు కక్షపూరితంగా మిగతా 2లో

## వర్షాలతో రోడ్లకు రూ.1,000 కోట్ల నష్టం



- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అధికారుల వెల్లడి
- పూర్తి నివేదిక సిద్ధం చేయాలని మంత్రి ఆదేశాలు
- రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఆర్ అండ్ బీ శాఖ రోడ్లకు సుమారు రూ.1,000 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ఆ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అధికారులు నివేదించారు. మిగతా 2లో

ఇది కదా ముందు చూపు అంటే! వారి పతనం ప్రారంభమైంది: కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

మూసీ నది అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం ప్లాన్ సిద్ధం చేస్తే కాంగ్రెస్ అంచనాలు పెంచింది: కేటీఆర్

రూ. 16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ సిద్ధం చేశామన్న కేటీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ. 1.50 లక్షల కోట్లకు పెంచిందని ఆరోపణ

రైతులకు యూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.


రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ పాలకుల పతనం ప్రారంభమైందని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు

పరిపాలన అంటే ఏమిటో తెలియని అసమర్థులు రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు, కన్నీళ్లు వచ్చాయని ఆవేదన చెందారు.

## పకడ్బందీ పాలన అంటే ఏమిటో తెలంగాణ
# సమాజానికి అర్థమైంది

ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోంది

మూసీ సుందరీకరణ పేరుతో భారీ దోపిడీకి తెరలేపారు



కేసీఆర్ హయాంలో యూరియాను సకాలంలో తెప్పించడానికి ఎన్నెన్ని ప్రణాళికలు, కసరత్తులు జరిగాయో ఆయన వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించేవారని, కేంద్రానికి ప్రతి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు సమర్పించేవారని గుర్తు చేశారు.

రైతులకు యూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ పాలకుల పతనం ప్రారంభమైందని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. పరిపాలన అంటే ఏమిటో తెలియని అసమర్థులు మిగతా 2లో

## బీఆర్ఎస్ మద్దతు బీజేపీకి అవసరం లేదు



- ఉప రాష్ట్రపతి ఎన్నికలో బీఆర్ఎస్ మద్దతు.
- ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు బీజేపీకి అవసరం లేదన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.
- బీఆర్ఎస్ మద్దతు బీజేపీకి ఇవ్వాలని తాము అడగలేదున్నారు.

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు బీజేపీకి అవసరం లేదన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. బీఆర్ఎస్ మిగతా 2లో

## అలాగైతే అమెరికానే గట్టిగా స్పందించాలి: జెలెన్స్కీ

తమ ఆఫర్ ఏమిటో తెలియాలంటే.. ముందు మాస్కో విషయం వెల్లడికావాలన్నారు.ఇక జకర్‌పట్టియ ప్రాంతంలో రష్యా జరిపిన దాడిలో అమెరికన్లతో సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారని జెలెన్స్కీ తెలిపారు. ఈ యుద్ధాన్ని ముగించేందుకు అర్థవంతమైన చర్చలకు వారు సిద్ధంగా ఉన్నారా అనే విషయంలో ఎటువంటి సంకేతాలు వెలువడలేదన్నారు. ఈ క్రమంలో బలమైన ఒత్తిడి, ఆంక్షలు, టారిఫ్‌లు అవసరమని అభిప్రాయపడ్డారు. ద్వైపాక్షిక చర్చల అంశంపై తాము తొలుత అంగీకారం తెలిపామని జెలెన్స్కీ పేర్కొన్నారు. కానీ, రష్యన్లు మాత్రం సిద్ధంగా లేరని వెల్లడించారు. అదే సమయంలో చర్చలకు వేదికగా ఎంపికచేసిన బుడాపెస్ట్ కూడా ఓ సవాలే అని పేర్కొన్నారు. హంగేరీ, రష్యా అత్యంత సన్నిహిత దేశాలు. గతంలో ఈ దేశం ఇరు దేశాల చర్చలకు వేదికగా ఉంటామని ఆఫర్ ఇచ్చింది.రష్యా దళాలు 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై పూర్తిస్థాయి ఆక్రమణ మొదలుపెట్టింది. ఇప్పటికే 20శాతం భూభాగాన్ని ఆక్రమించేసింది. క్రమంగా మాస్కో దళాలు తూర్పుదిశగా ముందుకు వెళుతున్నాయి. ఇక ఈ యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో శ్రమిస్తున్నారు. ఇరు దేశాలు కొంత భూమి వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ గడ్డపైకి తమ సైన్యాన్ని పంపేది లేదని ట్రంప్ స్పష్టంచేసినట్టు వైట్‌హౌస్ ప్రెస్ కార్యదర్శి కరోలిన్ లివిట్ ఇటీవలే వెల్లడించారు. గగనతలం లేదా ఇతర మార్గాల్లో సాయమందించే విషయం కాదనలేమని ఆమె తెలిపారు. ''ఉక్రెయిన్‌కు అమెరికా గగనతల రక్షణ కల్పిస్తుందా?" అని విలేకరులు ప్రశ్నించగా, అందుకు అవకాశం ఉందని ఆమె బదులిచ్చారు.

## 5.5 కోట్ల మంది టార్గెట్, వారికి నిలుపుదల

5.5 కోట్ల మంది విదేశీయుల వీసా పత్రాలను మరింత క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు అమెరికా యంత్రాంగం ఓ ప్రకటనలో పేర్కొంది. డ్రైవర్లకు వర్కర్ వీసాలు మంజూరు చేయడం లేదని మార్కో రూబియో బాంబు పేల్చారు. దీంతో, మరిన్ని వీసాలపై కోత విధించే అవకాశం ఉంది.అయితే, అమెరికాలో ఎవరైనా వీసా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారా అన్నది నిర్ధారించడానికి ఈ ప్రక్రియను చేపట్టినట్లు ట్రంప్ యంత్రాంగం తెలిపింది. ఈ సందర్భంగా అమెరికాలో నేరాలు, ఉగ్రవాద చర్యలకు పాల్పడినా, ఉగ్ర సంస్థలకు మద్దతిచ్చినా, వీసా కాల పరిమితిని మించి అమెరికాలో నివసిస్తున్నా, ప్రజాభద్రతకు భంగం కలిగించినా అలాంటి వ్యక్తులను స్వదేశాలకు తిప్పి పంపించే చర్యల్లో భాగంగా ఈ కసరత్తు చేస్తున్నట్లు పేర్కొంది. ఇక, అమెరికా చట్టాల ఉల్లంఘనలను సైతం సమీక్షిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.ఇదిలా ఉండగా.. కొద్దిరోజుల క్రితం అమెరికా చట్టాలను మీరితే విద్యార్థి వీసాలను రద్దుచేయడం ఖాయమని గతంలోనే స్పష్టం చేసిన ట్రంప్ ప్రభుత్వం అన్నంతపనీ చేసింది.

## జగన్ 2.0 అంటే ఏంటో కూటమికి చూపిస్తాం

అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు 'జగన్ 2.0' అంటే ఏంటో కూటమి నేతలకు రుచి చూపిస్తామని ఆమె హెచ్చరించారు.అనకాపల్లిలో జరిగిన ఒక కార్యక్రమంలో రోజా మాట్లాడుతూ, వైసీపీ అధినేత జగన్ ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. జగన్ అందించిన సంక్షేమం, అభివృద్ధిని కూటమి ప్రభుత్వం అందించలేకపోతోందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం పక్కన పెట్టి, వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె మండిపడ్డారు."ఈసారి ఎన్నికల్లో ఈవీఎంల ట్యాంపరింగ్ జరగడం వల్లే కూటమి గెలిచింది. కానీ, వచ్చే ఎన్నికల్లో ప్రజలు మాకు కచ్చితంగా అవకాశం ఇస్తారు. మళ్లీ వైసీపీ ప్రభుత్వమే ఏర్పడుతుంది. ఇప్పుడు మాపై అక్రమ కేసులు బనాయిస్తున్న వారందరూ భవిష్యత్తులో తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకుంటారు'' అని రోజా హెచ్చరించారు.

## అమరావతిని ఆపాలని చూస్తే.. ప్రజలే ఛీ కొడతారు

రాజధానిలో నీరుకొండ వద్ద కొండవీటి వాగును ఆయన పరిశీలించారు.వెస్ట్ బైపాస్ బ్రిడ్జి కింద వాగు.. ప్రవాహానికి 25 అడుగుల లోతులో ఉండాలని అయితే, పూర్తిగా మట్టితో నిండిపోవడంతో నీళ్లు వెనక్కి వచ్చాయని చెప్పారు. అధికారులు స్పందించి రోడ్డుకు గండికొట్టి నీటిని బయటకు పంపించారని చెప్పారు."నిజాలు తెలుసుకోకుండా పనిగట్టుకొని దుష్ప్రచారం చేయడం సరికాదు. అమరావతిలో ఎంత వరద వచ్చినా ఇబ్బంది లేకుండా నెదర్లాండ్స్ వాళ్లు డిజైన్ చేశారు. రాజధాని పనులు జరుగుతుండటంతో ఇలా జరిగింది. ఒక కంపెనీ వాళ్లు తమ ఆఫీసుకు వెళ్లేందుకు వాగుమీద రోడ్డు వేసేశారు. వర్షాలకు ముందు మట్టి తొలగించి ఉంటే సమస్య ఉండేది కాదు. రోడ్డుకు గండి పెట్టిన 24 గంటల్లోనే మొత్తం నీళు వెళ్లిపోయాయి. అమరావతిని ఆపాలని చూస్తే ప్రజలే ఛీ కొడతారు." అని నారాయణ అన్నారు.అమరావతి(ని ఆపాలని చూస్తే ప్రజలే ఛీ కొడతారని వైసీపీ నేతలకు మంత్రి నారాయణ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రాజధాని నిర్మాణ సమయంలో వర్షాలు వచ్చినా ఇబ్బంది లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని ఆయన తెలిపారు.రాజధానిలో నీరుకొండ వద్ద కొండవీటి వాగును నారాయణ పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ కొండవీటి వాగు వద్ద సమస్య ఏంటో తెలుసుకోకుండా కావాలని కొంతమంది దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. వెస్ట్ బైపాస్ బ్రిడ్జి కింద వాగు ప్రవాహానికి 25 అడుగుల లోతు ఉండాలని, కానీ పూర్తిగా మట్టితో నిండిపోవడం వల్ల నీళ్లు వెనక్కి వచ్చాయన్నారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు గండి కొట్టి నీటిని బయటకు పంపించారని చెప్పారు. నిజాలు తెలుసుకోకుండా పని గట్టుకొని దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు.అమరావతిలో ఎంత వరద వచ్చినా ఇబ్బంది లేకుండా నెదర్లాండ్స్ వాళ్ళు కాలువలు, రిజర్వాయర్లు డిజైన్ చేశారని పేర్కొన్నారు. రాజధాని పనులు జరుగుతుండటంతో వరద నీరు వచ్చిందని, ఒక కంపెనీ వాళ్లు తమ ఆఫీస్ కు వెళ్లేందుకు వాగు మీద రోడ్డు వేసేశారని చెప్పారు. వర్షాలకు ముందు మట్టి తొలగించి ఉంటే సమస్య ఉండేది కాదన్నారు. రోడ్డుకు గండి పెట్టిన 24 గంటల్లోనే మొత్తం నీళ్లు వెళ్లిపోయాయని నారాయణ స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ మద్దతు బీజేపీకి అవసరం లేదు

మద్దతు బీజేపీకి ఇవ్వాలని తాము అడగలేదున్నారు. ఇదే సమయంలో పార్లమెంట్‌లో కేంద్రం తెచ్చిన మూడు బిల్లుల విషయంలో ఇండియా కూటమి వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బిల్లులకు కాంగ్రెస్ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. కొందరు నాయకులు బీఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం నైతిక విలువలను కాపాడేందుకు రాజ్యాంగ సవరణ తీసుకువస్తోంది. ఇందు కోసం లోక్‌సభలో బిల్లు పెట్టాం. దీన్ని ఏకపక్షంగా తీసుకురావాలని అనుకోవడంలేదు.

## వర్షాలతో రోడ్లకు రూ.1,000 కోట్ల నష్టం

హైదరాబాద్: రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఆర్ అండ్ బీ శాఖ రోడ్లకు సుమారు రూ.1,000 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ఆ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అధికారులు నివేదించారు. రోడ్లతోపాటు పలుచోట్ల కల్వర్టులు, మైనర్ బ్రిడ్జిలు, హైవే స్ట్రెచ్‌లు దెబ్బతిన్నట్లు చెప్పారు. రోడ్లకు జరిగిన నష్టంపై గురువారం సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. వర్షాల కారణంగా రహదారులకు జరిగిన నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రస్తుత పరిస్థితిపై ఫీల్డ్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. పూర్తిగా శిథిలావస్థకు చేరిన కల్వర్టులు, మైనర్ బ్రిడ్జిల స్థానంలో కొత్తగా నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. త్వరలోనే హ్యామ్ విధానం ద్వారా నాణ్యమైన రోడ్లు వేయబోతున్నట్లు వెల్లడించారు. వర్షాలు తగ్గుముఖం పట్టగానే ఆ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. కేంద్రం నుంచి క్లియరెన్స్ రావాల్సిన జాతీయ ప్రాజెక్టులపై మంత్రి ఆరా తీశారు. ఖానాపూర్ నుంచి బెల్లంపల్లి, ఉట్నూర్ నుంచి గుడిహత్నూర్ రోడ్డు మార్గంపై ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఇచ్చిన వినతి పత్రంపై మంత్రి సానుకూలంగా స్పందించారు. సమావేశంలో ప్రభుత్వ స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, ఈఎన్సీ జయ భారతి, సి.ఈ రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఈ ధర్మారెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని దర్టీ పార్టీ అని దూషించటం బీఆర్ఎస్ నేత కేటీఆర్ అహంకారానికి నిదర్శనమని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా? అని ఒక ప్రకటనలో ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.

## ధర్మస్థల కేసు: తప్పు ఎవరు చేసినా చర్యలు తప్పవు

ధర్మస్థల కేసులో ఫిర్యాదుదారు అరెస్టుపై కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. ఈ కేసు విచారణ ప్రక్రియపై తనకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన పునరుద్ఘాటించారు. తప్పు ఎవరు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందేనని ఆయన స్పష్టం చేశారు.ధర్మస్థల అంశంపై ఆయన మాట్లాడుతూ, 'కేసు విచారణపై నాకు మొదటి నుంచి నమ్మకం ఉంది. ఈ దర్యాప్తును మత పెద్దలు కూడా స్వాగతించారు. తప్పు చేసిన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. తన వైఖరి ఎల్లప్పుడూ న్యాయానికి, మతానికి మద్దతుగానే ఉంటుందని, మతపరమైన విషయాల్లో రాజకీయాలు చేయడం తనకు ఇష్టంలేదని ఆయన తేల్చి చెప్పారు.ఈ సున్నితమైన విషయంలో తాను కేవలం న్యాయం జరగాలని మాత్రమే కోరుకుంటున్నానని డీకే శివకుమార్ వివరించారు. దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజానిజాలు వెలికితీస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చుకి చిక్కిన మంత్రి నారాయణ అల్లుడు

ఏపీ మంత్రి నారాయణ అల్లుడు పునీత్ కంపెనీని లక్ష్యంగా చేసుకుని, ఏకంగా రూ. 1.40 కోట్లు కాజేసిన కేటుగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లో నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.వివరాల్లోకి వెళితే, మంత్రి నారాయణ అల్లుడు పునీత్ పేరుతో ఆయన కంపెనీ అకౌంటెంట్‌కు సైబర్ నేరగాళ్లు ఓ సందేశం పంపారు. అత్యవసరంగా డబ్బు అవసరమని, వెంటనే తాను చెప్పిన బ్యాంకు ఖాతాకు రూ. 1.40 కోట్లు బదిలీ చేయాలని ఆ మెసేజ్‌లో సూచించారు.ఆ సందేశం నిజంగా పునీత్ నుంచే వచ్చిందని భావించిన అకౌంటెంట్, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వారు చెప్పిన ఖాతాకు డబ్బును బదిలీ చేశారు. అయితే, కొద్దిసేపటి తర్వాత తాను మోసపోయినట్లు గ్రహించిన అకౌంటెంట్, వెంటనే పోలీసులను ఆశ్రయించారు.అకౌంటెంట్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో నిందితుల జాడను కనిపెట్టారు. ఈ మోసానికి పాల్పడింది ఉత్తరప్రదేశ్‌కు చెందిన సంజీవ్, అరవింద్ అనే ఇద్దరు వ్యక్తులుగా గుర్తించి, వారిని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు.

# వరద ప్రవాహాలపై.. అప్రమత్తంగా ఉండండి

పులిచింత నుంచి 4.07 లక్షలు, ప్రకాశం బ్యారేజ్ నుంచి 4.53 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.గోదావరి నదిలోనూ భారీగానే వరద ప్రవాహాలు వస్తున్నాయని ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి 13,42,307 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతోందని సీఎంకు వివరించారు. గోదావరి వరదల కారణంగా పరివాహక ప్రాంతంలోని లంక గ్రామాలు, పోలవరం ముంపు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు వివరించారు. ఈ ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అధికారం యంత్రాంగం సమస్య వచ్చిన తరువాత స్పందించటం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందుగానే సన్నద్ధతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. వరదలు, భారీ వర్షాలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు నిరంతరం ఖచ్చితమైన సమాచారం ఇచ్చి.. తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా చూడాలని చెప్పారు.

ఎరువుల కొరత లేకుండా చర్యలు

రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమీక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా...రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ధరియాల తిప్ప సమీపంలో సముద్రంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ ఘటన పైనా సీఎం అధికారులతో మాట్లాడారు. రాత్రి 1.30 గంటకు గ్యాస్ లీక్ తో మంటలు భారీగా ఎగిసి పడ్డాయని గంటన్నర వ్యవధిలోనే గ్యాస్ సరఫరా నిలిపివేసి లీక్ ను అరికట్టారని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. లీక్ అయిన పైప్ ను మొత్తం తనిఖీ చేసి సమీప గ్రామాల ప్రజలు ఆందోళనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

ఢిల్లీలో సీఎం బిజీబిజీ

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు ఢిల్లీలో పలు కీలక సమావేశాల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఆయన కలవనున్నారు. రాష్ట్రానికి అవసరమైన పలు ప్రాజెక్టులకు, ఆర్థిక సహాయం అందించాలని ఈ సందర్భంగా కోరనున్నట్లు సమాచారం. తరువాత మధ్యాహ్నం 3.15 గంటలకు నీతి ఆయోగ్ ఛైర్మన్ అరవింద్ పనగారియాతో సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు.

# పకడ్బందీ పాలన అంటే ఏమిటో తెలంగాణ సమాజానికి అర్థమైంది

రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు, కన్నీళ్లు వచ్చాయని ఆవేదన చెందారు. కేసీఆర్ నాయకత్వం, ముందుచూపు, పకడ్బందీ పాలన అంటే ఏమిటో ఇప్పుడు తెలంగాణ సమాజానికి అర్థమైందన్నారు. చిల్లర రాజకీయాలు తప్ప పరిపాలన తెలియని అసమర్థులు రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు, కన్నీళ్లు వచ్చాయని ధ్వజమెత్తారు. ఒకవైపు బూతులు మాట్లాడటం తప్ప చేతలు రాని ఢిల్లీ పార్టీల నాయకులకు, మరోవైపు 'వందేళ్ల విజన్‌కు నిలువెత్తు రూపమైన కేసీఆర్‌కి' ఉన్న స్పష్టమైన తేడా నాలుగు కోట్ల తెలంగాణ సమాజానికి ఇప్పుడు అర్థమైపోయిందని తెలిపారు.కేసీఆర్ హయాంలో యూరియాను సకాలంలో తెప్పించడానికి ఎన్నెన్ని ప్రణాళికలు, కసరత్తులు జరిగాయో ఆయన వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించేవారని, కేంద్రానికి ప్రతి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు సమర్పించేవారని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఏపీలోని నౌకాశ్రయాలకు మన అధికారులను పంపి, సరఫరాను పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేసేవారని తెలిపారు. యూరియా సరఫరా కోసం దక్షిణ మధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్ చేసి, 25 స్పెషల్ గూడ్స్ ట్రైయిన్‌లను ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారని పేర్కొన్నారు. యూరియా సరఫరాలో ఏ ప్రాంతంలోనూ కొరత రాకుండా, నేరుగా గ్రామాల్లోనే సరఫరా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసేవారని ఆయన స్పష్టం చేశారు. ఇది కదా ముందు చూపు అంటే.. కేసీఆర్‌కు ఉన్న ఈ ముందుచూపు, దక్షత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేకపోవడం వల్లే రాష్ట్ర ప్రభుత్వం రైతులను కష్టాల పాలు చేస్తోందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు.మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు.నాడు కేసీఆర్ ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏర్పాట్లు చేసి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను భారీగా పెంచి దోపిడీకి తెరలేపిందని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి నీటిని హైదరాబాద్‌కు దగ్గరలోని కొండపోచమ్మ సాగర్‌కు గత ప్రభుత్వం తీసుకొచ్చిందన్న ఆయన.. అక్కడి నుంచి గండిపేట చెరువుకు తరలించడానికి 2022లోనే రూ.1,100 కోట్లతో ఆమోదం తెలిపినట్టు గుర్తు చేశారు. మూసీలోకి చేరే 2000 ఎంఎల్డీ మురుగునీటి శుద్ధి కోసం 36 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. నాగోల్ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల మేర సుందరీకరణ పనులు పూర్తి చేయడంతో పాటు ఉప్పల్ భగాయత్‌లో శిల్పారామాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. మూసీ అభివృద్ధి కోసం అన్నీ సిద్ధం చేసి రూ.16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ.1.50లక్షల కోట్లకు పెంచి దోపిడీకి పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. ప్రజాధనం దోపిడీని కచ్చితంగా అడ్డుకుంటామన్నారు.మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏర్పాట్లు చేసి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను భారీగా పెంచి దోపిడీకి తెరలేపిందని ఆయన విమర్శించారు.మూసీ నది అభివృద్ధి కోసం అన్నీ సిద్ధం చేసి రూ. 16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ. 1.50 లక్షల కోట్లకు పెంచడం శోచనీయమని ఆయన అన్నారు. ప్రజాధనం దుర్వినియోగాన్ని తాము కచ్చితంగా అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు. నాగోల్ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల మేర సుందరీకరణ పనులు పూర్తి చేయడంతో పాటు ఉప్పల్ భగాయత్‌లో శిల్పారామాన్ని ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని హైదరాబాద్ సమీపంలోని కొండపోచమ్మ సాగర్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. అక్కడి నుంచి గండిపేట చెరువుకు తరలించడానికి 2022లోనే రూ. 1,100 కోట్లతో అనుమతులు కూడా మంజూరు చేశారని గుర్తు చేశారు. మూసీలోకి చేరే 2000 ఎంఎల్డీ మురుగునీటి శుద్ధి కోసం 36 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టి పూర్తిచేసినట్లు ఆయన వెల్లడించారు.

# ఏపీలో ఈ నెల 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ఈ నెల 25వ తేదీన తొలి విడతగా తొమ్మిది జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ వివరాలను తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ కార్యక్రమాన్ని మొదటి దశలో కొన్ని ఎంపిక చేసిన జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ జాబితాలో ఉత్తరాంధ్రకు చెందిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఎన్టీఆర్, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కూడా స్మార్ట్ కార్డుల పంపిణీని చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు.రాబోయే రోజుల్లో మిగిలిన జిల్లాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కొత్త స్మార్ట్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. టెక్నాలజీ వినియోగంతో పారదర్శకతతో సంక్షేమం అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. సుపరిపాలనలో భాగంగా అనేక సంస్కరణలు తీసుకువచ్చామని ఉద్ఘాటించారు. ఈ నెల 25వ తేదీ నుంచి స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ ప్రారంభిస్తామని వెల్లడించారు. విజయవాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు.ఈనెల 25వ తేదీన 9 జిల్లాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. వచ్చెనెల 15 తేదీ వరకు నాలుగు విడతల్లో పండుగ వాతావరణంలో స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి పండుగ వాతావరణంలో కార్డుల పంపిణీ ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. 1.45కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రైస్ కార్డులను ఉచితంగా ఇంటింటికీ వెళ్లి అందజేస్తామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70లక్షల కార్డుదారులకీ స్మార్ట్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. క్యూఆర్ కోడ్‌తో సహా ... పలు సాంకేతిక అంశాలతో స్మార్ట్ కార్డులు తయారు చేశామని పేర్కొన్నారు. మండలాల వారీగా స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తైందని చెప్పుకొచ్చారు. స్మార్ట్ రైస్ కార్డుతో స్వైప్ చేసి సరుకులు పొందవచ్చని సూచించారు. సరుకుల పంపిణీ సమాచారాన్ని ఎప్పటి కప్పుడు కేంద్ర సర్వర్‌కు చేరవేస్తుందని వివరించారు మంత్రి నాదెండ్ల మనోహర్.ప్రస్తుతం వృద్ధులు, వికలాంగులకు 16.70లక్షల మందికి సరుకులను డోర్ డెలివరీ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పర్యవేక్షణలో లోపం లేకుండా పకడ్బందీగా కార్డులు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ వారు ఎక్కడినుంచైనా రేషన్ తీసుకోవచ్చని సూచించారు. స్మార్ట్ కార్డుల రాకతో డీలర్ల అక్రమాలకు చెక్ పడుతుందని చెప్పుకొచ్చారు. స్మార్ట్ కార్డులతో పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా సమర్థవంతంగా పర్యవేక్షణ జరుగుతుందని వెల్లడించారు. మార్కెట్ ధరలు పెరిగినప్పుడు తప్పకుండా పౌర సరఫరాల ద్వారా అదనపు సరుకులు పంపిణీ చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులకు హైకోర్టు నిరాకరించింది. ఈ సమయంలో స్టే అవసరం లేదని పేర్కొంది. అనంతరం విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ సందర్భంగా పూర్తి కౌంటర్ దాఖలు చేయాలని ఏజీని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు.. ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. కేసీఆర్, హరీష్ ఇద్దరూ ఎమ్మెల్యేలు కాబట్టి అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తరఫున ఏజీ చెప్పుకొచ్చారు.కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. శుక్రవారం వాదనల్లో భాగంగా.. ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టుకు ఏజీ వివరించారు. ప్రభుత్వం నిర్ణయాన్ని కాపీ రూపకంగా అందజేశారు. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే నివేదికపై ముందుకు వెళ్తామన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇదే సమయంలో కమిషన్ నివేదికను వెబ్‌సైట్లలో పెట్టడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. ఈ క్రమంలో వెబ్‌సైట్‌లలో నివేదిక ఉంటే వెంటనే తొలగించాలని ఆదేశించింది.

# తప్పకుండా ప్రతిఫలం ఉంటుంది

వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మిథున్‌రెడ్డికి జైలులో వసతులు కల్పించడం లేదని వ్యాఖ్యానించారు. చంద్రబాబు తప్పకుండా ప్రతిఫలం అందుకుంటారని హెచ్చరించారు. మిథున్ ఆరోగ్యంగా, ధైర్యంగా ఉన్నారని పెద్దిరెడ్డి పేర్కొన్నారుచంద్రబాబు జైలులో ఉన్నప్పుడు ఎందుకు అలానే చేయలేదు.ఏపీలో వైఎస్సార్‌సీపీ నేతల విషయంలో కూటమి ప్రభుత్వం కక్షపూరిత వైఖరి అవలంబిస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్రంగా విమర్శించారు.శుక్రవారం ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్న తన కుమారుడు, ఎంపీ మిథున్ రెడ్డిని కలిసి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన పెద్దిరెడ్డి మాట్లాడుతూ .. "మిథున్ రెడ్డికి కోర్టు ఆదేశాల ప్రకారం ఇవ్వాల్సిన సదుపాయాలు కూడా సరైన విధంగా అమలు కావడం లేదు. ఇది పూర్తిగా ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందనే విషయానికి నిదర్శనం.గతంలో జైలు వద్ద పోలీసుల ఆంక్షలు ఎలా ఉండేవో, ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రతి ఒక్కరికీ స్పష్టంగా తెలుస్తోంది" అని అన్నారు. అలాగే చంద్రబాబు నాయుడు సెంట్రల్ జైలులో ఉన్న సమయంలో అప్పటి ప్రభుత్వం ఇలాంటి వ్యవహారం ఎప్పుడూ చేయలేదని గుర్తు చేశారు. "మిథున్ రెడ్డి జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత మరింత బలంగా, సమర్థవంతంగా ప్రజల కోసం పనిచేస్తారని నమ్మకం ఉంది" అని పెద్దిరెడ్డి వ్యాఖ్యానించారు.ఏపీలో వైఎస్సార్‌సీపీ నాయకుల విషయంలో కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. జైలులో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి కోర్టు డైరెక్షన్ ప్రకారం ఇచ్చిన సదుపాయాలు కూడా అమలు కావడం లేదన్నారు.మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈరోజు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న ఆయన కుమారుడు, ఎంపీ మిథున్ రెడ్డిని కలిశారు. అనంతరం, పెద్దిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ నాయకుల విషయంలో కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. గతంలో జైలు వద్ద పోలీసుల ఆంక్షలు ఏ విధంగా ఉండేవో.. ఇప్పుడు ఎలా ఉన్నాయో స్పష్టంగా కనపడుతోంది. ప్రభుత్వం ఈ రకంగా వ్యవహరించడం సరికాదు. కోర్టు డైరెక్షన్ ప్రకారం ఇచ్చిన సదుపాయాలు కూడా అమలు కావటం లేదు. చంద్రబాబు సెంట్రల్ జైల్లో ఉన్న సమయంలో అప్పటి ప్రభుత్వం ఈ రకంగా ఎప్పుడు ప్రవర్తించలేదు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత మిథున్ రెడ్డి మరింత సమర్థవంతంగా రాణిస్తారని భావిస్తున్నాను అంటూ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.

# బీజేపీకి మద్దతివ్వడానికి వైసీపీకి సిగ్గుండాలి

ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ప్రకటించడం ద్వారా వైసీపీ అసలు రంగు బయటపడిందని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై ఆమె ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "వైసీపీ ముసుగు మళ్ళీ తొలగింది. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది. మోదీకి దత్తపుత్రుడే అని రాష్ట్ర ప్రజలకు కుండబద్దలు కొట్టినట్లు అర్థమైంది" అంటూ ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది కూడా మోదీ పక్షమేనని స్పష్టమైందని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పార్టీలన్నీ బీజేపీకి అనుకూలంగానే వ్యవహరిస్తున్నాయని షర్మిల ఆరోపించారు. "బీజేపీ అంటే... బాబు, జగన్, పవన్.. ముగ్గురు మోదీ గారి తొత్తులే. బీజేపీకి ఊడిగం చేసే బానిసలే" అని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. టీడీపీ, జనసేన పార్టీలు తెర మీద పొత్తు పెట్టుకుంటే, వైసీపీ మాత్రం బీజేపీతో తెర వెనుక అక్రమ పొత్తు కొనసాగిస్తోందని అన్నారు. వైసీపీ తీరు రాష్ట్రంలో కూటమి పక్షాలతో కుస్తీ, ఢిల్లీలో మతపిచ్చి బీజేపీతో దోస్తీ అన్నట్లుగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి వైసీపీకి సిగ్గుండాలని ఆమె వ్యాఖ్యానించారు. అమరావతి: వైకాపా ముసుగు మళ్లీ తొలగిందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. భాజపాకు వైకాపా.. బీ టీమ్ అని నిజ నిర్ధరణ జరిగిందన్నారు.ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే అభ్యర్థికి మద్దతుతో మరోసారి తేటతెల్లమైందని పేర్కొన్నారు.''రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది మోదీ పక్షమేనని తేలింది. అవినీతి కేసులకు భయపడి భాజపాకు వైకాపా మళ్లీ దాసోహం అంటోంది. ఓటు చోరీతో రాజ్యాంగం ఖూనీ అయ్యేది వైకాపాకు కనిపించదు. ఓ తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెడితే మద్దతు ఇవ్వలేరా? ఇది తెలుగు ప్రజలకు చేసిన ద్రోహం కాకపోతే మరేంటో వైకాపా చెప్పాలి" అని షర్మిల ప్రశ్నించారు'వైసీపీ ముసుగు మళ్ళీ తొలగింది. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది. బీజేపీకి బీ-టీం అని నిజ నిర్ధారణ జరిగింది. మోదీకి దత్తపుత్రుడే అని రాష్ట్ర ప్రజలకు కుండబద్దలు కొట్టినట్లు అర్ధం అయ్యింది.ఈ రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది మోదీ గారి పక్షమేనని తేటతెల్లమైంది. బీజేపీ కోసమే పనిచేసే పక్షమేనని రుజువైంది..' అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్‌షర్మిల ఆరోపణలు చేశారు. బీజేపీ అంటే బాబు, జగన్, పవన్?.. ముగ్గురు మోదీ గారి తొత్తులే. బీజేపీకి ఊడిగం చేసే బానిసలే.. అని వ్యాఖ్యానించారు. టీడీపీ, జనసేన పార్టీలది తెరమీద పొత్తు. వైసీపీది తెరవెనుక అక్రమ పొత్తు. వైసీపీ తీరు రాష్ట్రంలో కూటమి పక్షాలతో కుస్తీ. ఢిల్లీలో మతపిచ్చి బీజేపీతో దోస్తీ...' అంటూ ఆమె ట్వీట్?చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి నిలబెట్టిన బీజేపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి వైసీపీకి సిగ్గుండాలన్నారు. అవినీతి కేసులకు భయపడి బీజేపీకి మళ్ళీ దాసోహం అన్నారు.5 ఏళ్లు దోచుకుతిన్నది దాచుకోడానికి బీజేపీకి జై కొట్టారని ఆరోపించారు. ఈ దేశంలో ఓట్ చోరితో రాజ్యాంగం ఖూనీ అయ్యేది వైసీపీకి కనిపించదు. మోడీ ప్రజాస్వామ్యం అపహాస్యం చేస్తుంటే విమర్శించడానికి వైసీపీ నోరు పెకలదు. మణిపూర్, గోద్రా అల్లర్లలో ఆర్?ఎస్?ఎస్? చేస్తున్న రక్తపాతం మీద మౌనం వహిస్తారు. మోడీ గారి అక్రమాలు బయటపెట్టే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురించి మాత్రం ఉవ్వెత్తున లేస్తారు. మోడీ గారికి ఆపద వచ్చిందని అండగా నిలబడతారు. ఈ దేశ ప్రతి పక్షాలన్నీ కలిసి రాజకీయాలతో సంబంధం లేని ఒక తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడిని నిలబెడితే, బీజేపీ నిలబెట్టిన ఆర్?ఎస్?ఎస్?వాదికి మద్దతు ఇస్తారా ? ఇది తెలుగు ప్రజలకు చేసిన ద్రోహం కాకపోతే మరేంటి ? అని ప్రశ్నించారు. దీనిపై రాష్ట్ర ప్రజలకు వైసీపీ సమాధానం చెప్పాలని డిమాండ్?చేశారు.వారం రోజుల్లో రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయనుందని తెలిపారు. రాజకీయ పార్టీ నేతల తప్పుడు ప్రచారాలకు రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించే వారిపై అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు.మెదక్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, మెదక్, నర్సాపూర్, పటాన్ చెరు 56 అంగన్ వాడి భవనాల నిర్మాణం కోసం రూ.4.5 కోట్లు, 28 గ్రామ పంచాయతీల నిర్మాణం కోసం రూ.5.6 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం 75 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం చొప్పున కేటాయించినట్లు వెల్లడించారు. ఊరు ఊరా పనుల జాతర కార్యక్రమంలో పనులు ప్రారంభోత్సవాలు నిర్వహించాల్సి ఉండగా, కొందరు కాంగ్రెస్ పార్టీ నేతలు ముందుగానే నిర్మాణ పనులకు కొబ్బరి కాయలు కొట్టడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఎంపీ రఘునందన్ రావు ఆదేశించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజల సొమ్మును మాజీ సీఎం కేసీఆర్ పంజాబ్ రైతులకు అందిస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో బీహార్ లో కాంగ్రెస్ పార్టీ అధినేత పర్యటనల కోసం రాష్ట్ర హెలికాప్టర్ వినియోగిస్తున్నారని విమర్శించారు.

జాతీయ తెలుగు దిన పత్రిక

## గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసం నందు శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి శ్రీమతి ఆదిలక్ష్మి





**గాయత్రి వార్తలు: కావలి**
నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు , మాజీ మంత్రివర్యులు శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.... ఇటీవల మాజీ ఎమ్మెల్యే శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించిన నేపథ్యంలో ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి ని కలిసి ఆమెకు ధైర్యం చెప్పారు.. మేమంతా అండగా ఉంటామని తెలిపారు.

## శ్రీకాళహస్తి, పురపాలక సంఘ కమిషనర్ భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ




**శ్రీకాళహస్తి, ఆగస్టు 23, గాయత్రి వార్తలు:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం వివిధ రకాల స్వచ్ఛంద్ర కార్యమాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగా నేడు "మూన్సూన్ హేఈగినే" కార్యక్రమం శ్రీకాళహస్తి పురపాలక సంఘ పరిధిలో నిర్వహించడమైనది. ఇందులో ప్రధానంగా నిల్వ నీటి వలన వచ్చే రోగాలు, పరిసరాల అపరిశుభ్రత వలన కలిగే ప్రజా అనారోగ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించుటకు పురపాలక సంఘ కమిషనర్ భవాని ప్రసాద్, పట్టణ అధ్యక్షులు మరియు అన్ని సెక్షన్ ల ఆధిపతుల ఆధ్వర్యంలో పురపాలక శాఖ కార్మికులు, మెప్మా సిబ్బంది ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 8వ కాలనీ 24వ డివిజన్లో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం

17వ డివిజన్ అధ్యక్షుడు అనురాములు ఇందూరు వార్త పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి శనివారం23/8 గౌరవనీయులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు రామగుండం 17వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ %-% "ప్రతి ఇల్లు ఒక చెట్టు, ప్రతి చెట్టు ఒక జీవం. పచ్చదనం పెరిగితేనే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుంది.

# ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 23, గాయత్రి వార్తలు:**
జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని సరస్వతి శిశు భాయ్ పాఠశాల నందు శనివారం ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో చంద్రయాన్-3 విజయవంతంగా చంద్రునిపై దిగింది, ఈ విజయానికి గుర్తుగా ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టు 23ని జాతీయ అంతరిక్ష దినోత్సవం గా నిర్ణయించారు,అంతరిక్ష పరిశోధనల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం,సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలలో వారిని ప్రోత్సహించడం, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినివ్వడం లక్ష్యంగా విద్యార్థులను ఉత్తేజపరచడం,మోడల్ మేకింగ్ పోటీలు,క్విజ్ పోటీలు,డ్రాయింగ్,పెయింటింగ్, చంద్రయాన్-3 మిషన్ గురించిన ఉపన్యాసాలు వంటి




వివిధ కార్యకలాపాలను పాఠశాలల్లో నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో స్పేస్ డే గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు, స్పేస్ డే యొక్క ఆవశ్యకత తెలిసే విధంగా వ్యాసరచన పోటీలు నిర్వహించామని తెలియజేశారు.ఆగస్టు 23న భారతదేశం చంద్రునిపై అడుగుపెట్టిన నాల్గవ దేశంగా, దాని దక్షిణ ధ్రువ ప్రాంతాన్ని చేరుకున్న మొదటి దేశంగా అవతరించింది.ఈ మైలురాయి విజయాన్ని గౌరవించేందుకు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 23ని "జాతీయ అంతరిక్ష దినోత్సవం గా ప్రకటించారని గత ఏడాది మొట్టమొదటి స్పేస్ డే నిర్వహించుకున్నామని అన్నారు, వికసిత్ భారత్ 2047లో భాగంగా అంతరిక్ష పరిశోధనలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలియజేశారు, ఇస్రో అంతరిక్ష పరిశోధన సంస్థ మానవాళి సేవ కోసం అనేక వినూత్న ప్రయోగాలు చేస్తుందని, చేసిన ప్రయోగాలు అన్నీ విజయవంతం చేసుకుంటూ ముందుకు సాగిపోతుందని ఇలాంటి ఇస్రో సంస్థ తిరుపతి జిల్లాలో ఉండడం తాము గర్వించదగ్గ విషయమని తెలియజేశారు.

# వినాయక సాగర్ సమస్యలపై కాంగ్రెస్ హెచ్చరిక

**- రెండు రోజుల్లో పరిష్కారం హామీ**

**తిరుపతి, ఆగస్టు 23, గాయత్రి వార్తలు :**
తిరుపతి వినాయక సాగర్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనకు దిగుతామని నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు నగరపాలక సంస్థ అధికారులను హెచ్చరించారు. శనివారం అదనపు కమిషనర్ చరణ్ తేజకు వినతిపత్రం అందజేశారు.కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జన కోనేరులో పూడిక తొలగించకపోవడం, చెరువు దుర్వాసన, పార్కులో పాడైపోయిన పిల్లల ఆట వస్తువులు, వ్యాయామ పరికరాలు, దట్టమైన పొదలు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అదనపు కమిషనర్ చరణ్ తేజ రెండు రోజుల్లో అన్ని సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన స్పందనపై కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, ఏఐసిసి బీసీ సెల్ కోఆర్డినేటర్



కంభంపాటి మురళీకృష్ణ, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నామాల కాలవ పై వెలసి ఉన్న శ్రీవారికి ప్రత్యేక పూజలు

**గాయత్రి వార్తలు , రామచంద్రపురం:**
శ్రావణ అమావాస్య పురస్కరించుకుని రామచంద్రపురం మండలంలో నామాల కాలువ గట్టుపై ఉన్న శ్రీవారికి ప్రత్యేక పూజలు చేశారు. లోకనాథం దంపతులు స్వామివారికి పదివేల రూపాయలు విలువ చేసే కానుకలను అందజేశారు. తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలంలోని శ్రీవారు స్నానం ఆచరించి నామాలు ధరించిన నామాల కాలువ గట్టుపై ఉన్న స్వామి వారికి శనివారం శ్రావణ అమావాస్య



పురస్కరించుకుని నడవలూరు కృష్ణమూర్తి స్వామి పాలు, పెరుగు, వెన్న, తేనె వివిధ రకాల సుగంధ ద్రవ్యములతో అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా కొత్త నెన్నూరు గ్రామానికి చెందిన లోకనాథం దంపతులు శ్రీవారికి పదివేల రూపాయలు విలువ చేసి హారతి గంట, శటరీ కానుకగా అందించారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

# వినాయక చారిటబుల్ ట్రస్ట్ అధినేత సురేంద్ర కుమార్ రెడ్డి శ్రీకాళహస్తిలోని ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :**
ఈ సమావేశంలో సురేంద్ర కుమార్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా ఈనెల 25వ తేదీన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దాదాపు 1500 విగ్రహాలను తమ ట్రస్టు ద్వారా ఉచితంగా వినాయక చవితి కమిటీ భక్తులకు అందజేస్తున్నామని, ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని వినాయక చవితి కమిటీ సభ్యులు, మరియు నియోజకవర్గంలోని విగ్నేశ్వరునిభక్తులు, అదే విధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని పత్రిక విలేకరులు తప్పనిసరిగా హాజరై తాను చేస్తున్న ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో గోపి, తిరుమల తిరుపతి ప్రచార రథం సభ్యుడు రాజ్ కుమార్, అవధూత పేపర్ ఎడిటర్ ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

**రేణిగుంట, గాయత్రి వార్తలు :**
స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్యాధికారి బాలకృష్ణ నాయక్ రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో వైద్యాధికారులు ఆరోగ్య సిబ్బంది కలసి పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఓపి భాగాన్ని అక్కడ ఉన్నటువంటి రోగులకు వారి అందించే



సేవలు, ఓపి విభాగంలోని రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దోమల ద్వారా వ్యాపించే మలేరియా డెంగ్యూ , ఫైలేరియా మొదటి వ్యాధులు, వల్ల కలిగే అనర్థాలు పై అవగాహన పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి చక్రపాణి, సూపర్వైజర్ కామరాజు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# కావలిలో మాజీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మీడియా సమావేశం మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి హాట్ కామెంట్స్..



**గాయత్రి వార్తలు :**
త వైసీపీకి చెందిన అనేకమందిపై కేసులో నమోదు అవుతున్నాయి. ఎవరు లేని ప్రాంతంలో అత్యాయత్నం చేయడం అనడం ఏమిటి.జరుగుతున్న పరిణామాలు ప్రజలకు ఇప్పటికే అర్థమైంది. కావలి నియోజకవర్గం లో ఇప్పటికే అనేక కేసులు నమోదయ్యాయి. 10 ఏళ్ళు ఎమ్మెల్యే గా చేసిన వ్యక్తి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై కేసులు నమోదు చేశారు.సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి. తాజా కేసులలో ఎవరు కేసులు పెట్టారు ,వారి వెనుక ఎవరు ఉన్నారు అంతా తెలుస్తాం.మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ సౌమ్యుడు అని అందరికీ తెలుసు.అక్రమ కేసులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డి.దాడులు జరిగుతుంటే పోలీసులు మౌనం వహిస్తున్నారు.జిల్లా పోలీస్ఉన్నతాధికారులు జీతాలు కోసం పని చేస్తున్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి అండగా ఉంటాం.మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి.



# ముగ్గురు మెగా హీరోలు ఒకే చోట.. ఫొటో వైరల్


రామ్‌చరణ్ , వరుణ్‌తేజ్ , సాయి దుర్గా తేజ్ .. ఈ ముగ్గురు కలిసి దిగిన ఫొటో ప్రస్తుతం 'ఎక్స్'లో వైరల్ అవుతోంది. జిమ్‌లో వ్యాయామం అనంతరం దిగిన ఈ ఫొటోను వరుణ్ తేజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. ముగ్గురు హీరోల అభిమానులు దీనిని రీ పోస్టు చేస్తూ.. వారి కొత్త సినిమా టైటిళ్ల హ్యాష్‌ట్యాగ్‌లను యాడ్ చేస్తున్నారు. దీంతో Peddi మరోసారి ట్రెండింగ్‌లోకి నిలిచింది. 'పెద్ది' సినిమాలో సమంత స్పెషల్ సాంగ్‌లో కనిపించే అవకాశాలున్నాయంటూ చర్చ జరగడంతో ఆ హ్యాష్‌ట్యాగ్ శనివారం కూడా ట్రెండింగ్‌లోనే ఉంది.రామ్‌చరణ్ హీరోగా 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం 'పెద్ది'. జాన్వీ కపూర్ హీరోయిన్. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ స్పోర్ట్స్ పీరియాడికల్ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మరోవైపు మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వరుణ్‌తేజ్ నటిస్తున్నారు. ఈ ఇండో- కొరియన్ హారర్ కామెడీ చిత్రానికి 'కొరియన్ కనకరాజు' టైటిల్‌ను పెట్టే అవకాశాలున్నాయని సమాచారం. సాయిదుర్గా తేజ్ నటిస్తున్న మూవీ 'సంబరాల ఏటిగట్టు'. రోహిత్ కె.పి. దర్శకత్వం వహిస్తున్నారు.

# జోడీ కుదిరిందా?




పూజా హెగ్డే ప్రస్తుతం తమిళంలో వరుస సినిమాలతో జోరు చూపిస్తున్నప్పటికీ తెలుగు నుంచి ఇంకా కొత్త కబురేదీ వినిపించలేదు. దుల్కర్ సల్మాన్ - రవి నేలకుదిటి కలయికలో రూపొందుతున్న చిత్రంలో నాయికగా కనిపించనున్నట్లు తెలుస్తున్నా.. అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే ఇప్పుడు పూజ పేరు మరో తెలుగు సినిమా విషయంలోనూ బలంగా వినిపిస్తోంది. నితిన్ కథానాయకుడిగా విక్రమ్ కె.కుమార్ దర్శకత్వంలో ఓ చిత్రం పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. ఇందులో కథానాయికగా పూజా హెగ్డే పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై ఆమెతో సంప్రదింపులు మొదలైనట్లు తెలిసింది. క్రీడా నేపథ్య కథాంశంతో రూపొందనున్న ఈ సినిమాలో నితిన్ హార్స్ రైడర్‌గా కనువిందు చేయనున్నట్లు తెలుస్తోంది. దీనికోసం గుర్రపు స్వారీలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రానికి 'స్వారీ' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా ఏడాది చివర్లో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది.

# శివ.. సరికొత్త హంగులతో!



భారతీయ సినీ రంగాన్ని మలుపు తిప్పిన చిత్రం...'శివ'. ఆ సినిమా స్ఫూర్తితోనే చిత్ర పరిశ్రమలోకి వచ్చామని చెప్పే నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంతోమంది కనిపిస్తుంటారు. ముప్పయ్యేళ్ల కిందట విడుదలై సంచలనాల్ని సృష్టించిన ఈ సినిమా సరికొత్త హంగులతో రీరిలీజ్‌కి సిద్ధమైంది. 4కే విజువల్స్‌తో, డాల్బీ అట్మాస్‌తో ఈ చిత్రం సరికొత్తగా ముస్తాబై త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా రీరిలీజ్ టీజర్‌ని ఆగస్టు 14న 'కూలీ'తోపాటు విడుదల చేస్తున్నారు. నాగార్జున కథానాయకుడిగా... రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ నిర్మించింది.'శివ' రీరిలీజ్ గురించి కథానాయకుడు నాగార్జున మాట్లాడుతూ "నన్నొక ఐకానిక్ హీరోగా నిలబెట్టిన సినిమా ఇది. నా పాత్రని ఎప్పటికీ మరిచిపోలేని స్థాయిలో ఆవిష్కరించింది. ఇన్నేళ్ల తర్వాత కూడా ఈ సినిమా గురించి మాట్లాడుకోవడం చూసి చిత్ర నిర్మాత అయిన మా అన్నయ్య వెంకట్ అక్కినేని, నేను కలిసి దీన్ని ఘనంగా రీరిలీజ్ చేయాలని నిర్ణయించాం. యూ ట్యూబ్‌లో చూసిన కొత్త తరానికీ థియేటర్ అనుభవాన్ని అందించాలని భావించాం. అందుకే రామ్‌గోపాల్ వర్మతో కలిసి మేం డాల్బీ అట్మాస్ సౌండ్‌తో, 4కే విజువల్స్‌తో సినిమాని సరికొత్తగా సిద్ధం చేయించాం" అన్నారు. దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతూ "అన్నపూర్ణ స్టూడియోస్ ఈ సినిమాని రీరిలీజ్ చేయాలని నిర్ణయించడం నాకు థ్రిల్‌ని ఇచ్చింది. కథానాయకుడు నాగార్జునతోపాటు, నిర్మాతలు నాపై పెట్టిన నమ్మకమే ఈ సినిమా. ఈరోజుకీ చాలామంది ప్రతి పాత్రనీ, ప్రతి సన్నివేశాన్ని గుర్తు పెట్టుకోవడం నాకు అద్భుతంగా అనిపిస్తోంద"న్నారు.




# 'ఉదయ్‌పుర్ ఫైల్స్' నిర్మాతకు బెదిరింపులు!

'ఉదయ్‌పుర్ ఫైల్స్' విడుదల నేపథ్యంలో తనను హత్య చేస్తానంటూ ఓ వ్యక్తి నుంచి బెదిరింపులు వచ్చాయని నిర్మాత అమిత్ జానీ తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తనకు బెదిరింపు కాల్ వచ్చిన నంబరును షేర్ చేస్తూ.. ప్రధానమంత్రి కార్యాలయం, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఉత్తర్‌ప్రదేశ్ పోలీసు శాఖల సోషల్ మీడియా ఖాతాలను ట్యాగ్ చేశారు. అతడిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వివాదాస్పద సినిమా విడుదలకు ముందు అమిత్ జానీకి కేంద్ర హోంశాఖ వై కేటగిరీ భద్రత కల్పించింది. 2022లో ఉదయ్‌పుర్‌లో జరిగిన దర్జీ కన్హయ్యలాల్ హత్య, తదనంతర పరిణామాల నేపథ్యంతో రూపొందిన సినిమా 'ఉదయ్‌పుర్ ఫైల్స్'. ట్రైలర్ విడుదలైన నాటి నుంచే ఈ చిత్రంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ చిత్రాన్ని బ్యాన్ చేయాలంటూ పలు రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ సినిమా విడుదలైతే మత సామరస్యం దెబ్బతినే అవకాశం ఉందంటూ దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీంతో, సినిమా విడుదల వాయిదా పడింది. సెన్సార్ పూర్తయిన సినిమా విడుదల వాయిదాను ఆపడంపై దర్శక, నిర్మాతలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఎట్టకేలకు ఈ నెల 8న విడుదలైంది. కన్హయ్య పాత్రలో విజయ్ రాజ్ నటించారు. రజనీష్ దుగ్గల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# స్ఫూర్తిదాయక 'పరదా'



"పరదా' చిత్రం చాలా స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. దీంట్లో అనుపమ నట విశ్వరూపం చూస్తారు" అన్నారు హీరో రామ్ పోతినేని. అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రధారిగా ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన చిత్రమే 'పరదా'. విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువ నిర్మించారు. దర్శన రాజేంద్రన్, సంగీత ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 22న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర ట్రైలర్‌ను హీరో రామ్ పోతినేని శనివారం హైదరాబాద్‌లో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఈ కథ నాకు తెలుసు. ఇలాంటి వైవిధ్యభరితమైన కథలతో మరిన్ని నాయికా ప్రాధాన్య చిత్రాలు రావాలి. తప్పకుండా ఇలాంటి సినిమాల్ని అందరూ ప్రోత్సహించాలి" అన్నారు. "బలమైన కథ ఉన్న కమర్షియల్ చిత్రమిది. దీంట్లో అనుపమను ఓ కొత్త కోణంలో చూస్తారు. రివ్యూలు చూసి బాగుందని చెప్తేనే మా సినిమాకి వెళ్లండి" అన్నారు దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల. నటి అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ.. "ట్రైలర్ అందరికీ నచ్చిందనుకుంటున్నా. తప్పకుండా ప్రతిఒక్కరూ థియేటర్లలోనే సినిమా చూస్తారని నమ్ముతున్నా" అంది. "ఈ సినిమాతో అనుపమ 2.ఓ ని చూడనున్నారు" అన్నారు నిర్మాత విజయ్ డొంకాడ. ఈ కార్యక్రమంలో శ్రీధర్, ధర్మేంద్ర, పూజిత, కృష్ణ ప్రత్యూష, సృజన తదితరులు పాల్గొన్నారు.

## తీవ్రరూపం దాల్చిన సినీ కార్మికుల సమ్మె..
## నిర్మాతల వైఖరిపై 7వ రోజు భారీ ఆందోళనలు..

సినీ కార్మికుల సమ్మె తీవ్రరూపం దాల్చుతోంది. నిర్మాతల వైఖరిపై ఆదివారం (ఆగస్టు 10) వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపడుతున్నారు. నిర్మాతలు సూచించిన పర్సెంటేజీ విధానాన్ని అంగీకరించని ఫెడరేషన్.. భారీ ఆందోళనలకు దిగింది. దీంతో 7వ రోజు కూడా ఎక్కడి షూటింగ్ లు అక్కడే ఆగిపోయాయి.టాలీవుడ్‌లో వారం రోజులుగా సమ్మె జరుగుతోంది. ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులతో ఫిల్మ్ ఛాంబర్ శనివారం జరిపిన చర్చలు విఫలం అయ్యాయి. దీంతో కృష్ణానగర్‌లో ఆదివారం సినీ కార్మికులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ నిరసనలో 24 క్రాఫ్ట్ విభాగాల సభ్యులు పాల్గొననున్నారు.ఫెడరేషన్ సభ్యులతో చర్చలు జరిపిన




అనంతరం నిర్మాతలు సూచించిన పర్సెంటేజీ విధానాన్ని ఫెడరేషన్ అంగీకరించలేదు. నిర్మాతలు యూనియన్లను విడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఫెడరేషన్ ఆరోపిస్తోంది. టీజీ విశ్వప్రసాద్ తీరుపై నిరసన చేపడుతున్నారు. ఇవాళ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నారు.తొలి ఏడాది 15, రెండో ఏడాది 5, మూడో ఏడాది 5 శాతం పెంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. రోజుకు వెయ్యి రూపాయల వేతనం ఉన్నవారికి తొలి ఏడాది 20 శాతం పెంచాలని నిర్మాతలు నిర్ణయించారు. మూడో ఏడాది 5 శాతం పెంచేందుకు నిర్మాతలు సుముఖత వ్యక్తం చేశారు. 2 వేల రూపాయలకు పైగా ఉన్న కార్మికులకు వేతనాలు పెంచలేమని నిర్మాతలు తేల్చి చెప్పారు. చిన్న సినిమాలకు పాత విధానంలో వేతనాలు చెల్లిస్తామని తెలిపారు. వేతనాల పెంపు విషయంలో నిర్మాతలు తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులు వ్యతిరేకించారు. నిర్మాతల నిర్ణయాన్ని అంగీకరించమని, ఫెడరేషన్ ను విభజించేలా వేతనాల నిర్ణయం ఉందని ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ ఆరోపించారు. రోజువారీ వేతనాలు తీసుకునే 13 సంఘాలకు ఒకే విధంగా వేతనాలు పెంచాలని ఫెడరేషన్ డిమాండ్ చేసింది. నిర్మాతలు విధించిన 4 షరతులకు ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని ఫిల్మ్ ఫెడరేషన్ కుండబద్ధలు కొట్టింది.యూనియన్ల ఐక్యతను దెబ్బతీసేలా నిర్మాతల నిర్ణయాలు ఉన్నాయని, రేపటి (ఆదివారం) నుంచి తమ ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని ఫిల్మ్ ఫెడరేషన్ నాయకత్వం స్పష్టం చేసింది. ఇలా.. నిర్మాతలకు, ఫిల్మ్ ఫెడరేషన్?కు మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో టాలీవుడ్ షూటింగ్స్ బంద్ ఎప్పటివరకూ కొనసాగుతుందో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి.



# 'కిష్కింధపురి' విడుదల ఖరారు

'కిష్కింధపురి'తో ప్రేక్షకుల్ని భయపెడుతూ థ్రిల్ చేసేందుకు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ సిద్ధమవుతున్నారు. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని కౌశిక్ పెగల్లపాటి తెరకెక్కించారు. సాహు గారపాటి నిర్మించారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయిక. ఈ సినిమాని సెప్టెంబరు 12న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం శనివారం ప్రకటించింది. "బలమైన భావోద్వేగాలతో నిండిన హారర్ - మిస్టరీ కథతో రూపొందిన చిత్రమిది. యాక్షన్‌కు ప్రాధాన్యముంది. విజువల్‌గా ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని అందిస్తుంది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి సంగీతం: సామ్ సీఎస్, ఛాయాగ్రహణం: చిన్మయ్ సలాస్కర్.

# యువతరం మెచ్చే 'జిగ్రీస్'



కృష్ణ బురుగుల, ధీరజ్ అథేర్య, మణి వక్కా, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో హరీశ్ రెడ్డి ఉప్పుల తెరకెక్కించిన చిత్రం 'జిగ్రీస్'. కృష్ణ వోడపల్లి నిర్మించారు. ఈ చిత్ర టీజర్‌ను దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఇటీవల విడుదల చేశారు. "ఇది స్నేహం ప్రధానంగా సాగే రోడ్ ట్రిప్ ఎంటర్‌టైనర్. ఆద్యంతం వినోదాత్మకంగా ఉంటుంది. యువతరానికి బాగా కనెక్ట్ అవుతుంది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: కమ్రాన్, ఛాయాగ్రహణం: ఈశ్వరాదిత్య.